www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 27 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 20,సోమవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 27 | Rangareddy | Editor : Yela Purushotham | 20,Monday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# మాజీ ఎంపీ తులసీరామ్ కోడలు వీపి సునీతకు నేతల నివాళి

**దశదినకర్మలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి వివేక్ తోపాటు వివిధ పార్టీల నేతలు**
**సునీత కుమారుడు వీపి లలిత్ తో పాటు వీటి విజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు నేతల పరామర్శ**
**గగన్ పహాడ్ లో అశ్రు నయనాల మధ్య వీపీ సునీత దశదినకర్మ**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 19(నగరనిజం ప్రతినిధి):ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వీపి సునీత ప్రకాష్ కు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి వివేక్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు ఘనంగా నివాళి అర్పించారు. ఆదివారంనాడు రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పరిధి గగన్ పహాడ్ లోని వారి నివాస గృహం వద్ద నిర్వహించిన సునీత ప్రకాష్ దశదినకర్మ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి వివేక్ సహా వివిధ పార్టీల నేతలు ప్రముఖులు పాల్గొన్నారు. గగన్ పహాడ్ కు చెందిన దివంగత మాజీ ఎంపీ వి తులసీరామ్ కోడలు, రాజేంద్రనగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత వీటి ప్రకాష్ సతీమణి వీపీ సునీత ప్రకాష్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. సునీత తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు స్వయానా మేనకోడలు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు గగన్ పహాడ్ లోని వారి నివాస గృహం వద్ద సునీత ప్రకాష్ దశదిన కర్మ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్యన నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి వివేక్ సునీత ప్రకాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ మేరకు సునీత కుమారుడు విపి లలిత్ తో పాటు వీటి విజయ్ కుమార్,వారి కుటుంబ సభ్యులను వారు ఓదార్చి పరామర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నేత పడమటి శ్రీధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నేత వై శ్రీధర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, గులాబీ పార్టీ నేత కూచిరెడ్డి చక్రధర్ రెడ్డి తదితర నేతలు సునీత దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళి అర్పించారు. అదేవిధంగా స్థానిక నేతలు తలారి అశోక్, తలారి శ్రీరాములు, జోగు రవి, శ్రీరాములు తదితర నేతలు సైతం విపి సునీత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

మరోవైపు జాతీయ ఎడ్యుకేషనల్ వింగ్ ప్రెసిడెంట్ పచ్చ శ్రీనివాసులు, చేవెళ్ల ఇంచార్జ్ డి ఆంజనేయులు, డాక్టర్ వందనం, ఏఐఎస్సీ పీఆర్ఎస్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ పాతియారా రాజు, జి సంజీవ్ తదితరులు వీ పి సునీత ప్రకాష్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

# దేవాదాయ శాఖ భూమిని కౌలు రైతులకు ఇవ్వకుండా సోలార్ ప్లాంట్‌కు ఇవ్వడంతో గ్రామంలోని రైతులు తీవ్రంగా వ్యతిరేకం



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 19 వనపర్తి జిల్లా మండలం వనపర్తి సవాయిగూడెం గ్రామానికి చెందిన దేవాలయ శాఖ అధికారి పది ఎకరాలకిపైగా నిరుపయోగంగా భూమిలో రాళ్లు రప్పలు ఉన్నాయని పై అధికారులకి ప్రతిపాదన పంపడంతో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. ఇందులో 4 ఎకరాలని ప్లాంట్ కి ఇవ్వడంతో తీవ్రంగా రైతులు వ్యతిరేకిస్తున్నారు. గతంలో సాగుచేసిన భూమిలో సోలార్ ప్లాంట్ ని ఏర్పాటు చేస్తే కౌలు రైతులు ఆందోళనకి దిగుతామన్నారు. వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయానికి సంబంధించిన దేవాదాయ శాఖ భూమిలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో దాదాపు పది ఎకరాల పైచిలుకు భూమిలో నాలుగు ఎకరాలకి పైగా సోలార్ ప్లాంట్ కి అధికారులు గ్రామ రైతులకి తెలియకుండా అప్పగించారు. ఈ ప్లాంట్ వల్ల కౌలు రైతులు, రైతు కూలీలు దీర్ఘ కాలికంగా నష్టపోతారు. ఈ అగ్రిమెంటు దాదాపు కార్పొరేట్ వ్యవస్థలకు 25 సంవత్సరాలు దాకా ఉంటుంది. గ్రామీణ ప్రజల జీవనాధారం వ్యవసాయం అనేది వారసత్వంగా వస్తుంది. గ్రామాల్లో బీడు భూములు చాలా ఉన్నాయని, సోలార్ ప్లాంటు ఆ భూముల్లో వేస్తే ఎవరికి నష్టం జరగదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దేవాదాయశాఖ భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, పొలానికి ఆనుకొని పైభాగాన డి.8 కాల్వ ఉందని, భవిష్యత్తులో పంటలు పండించుకోవడానికి మంచి వసతి ఉంటుందన్నారు. దేవాదాయ శాఖ భూమిని ఎప్పటి నుండో గ్రామ కౌలు రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ భూమి ద్వారా కౌలు రైతులకు, రైతు కూలీలకు దాదాపు 100 మందికి పైగా ఉపాధి లభిస్తుందని అంటున్నారు. కౌలు రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని జిల్లా కలెక్టర్ కు ,రాష్ట్ర కమిషనర్ కి, సెక్రటరీకి గ్రామస్తులు కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ దేవదాయ శాఖకు సంబంధించిన అధికారి ఆంజనేయులు పట్టించుకోవడం లేదన్నారు. దేవాదాయ శాఖ భూమిని కౌలు రైతులకు వ్యవసాయానికి వాడుకునే విధంగా ఇవ్వాలని ప్రభుత్వ అధికారులు సహకరించాలని, లేనియడల గ్రామ రైతులందరం కలిసి ఉద్యమం చేస్తామని డిమాండ్ చేశారు.దేవాలయ శాఖ ఈవో ఆంజనేయులును ఫోన్లో వివరణ కోరగా..... కొన్ని సంవత్సరాల నుండి రైతులు కౌలుకు తీసుకోకపోవడంతో సోలర్ కి అప్పగించినట్లు చెప్పారు. కౌలు రైతులు తమకు ఎలాంటి వినతి పత్రం ఇవ్వలేదని తెలిపారు.ఈ కార్యక్రమం లో గువ్వల శ్రీను. దినేష్ తులసి రామకృష్ణ వంశీరెడ్డి ప్రభాకరరెడ్డి తిరుమలయ్య మురళి రవి నక్క రామకృష్ణ రైతులు గ్రామప్రజలు పాల్గొన్నారు.



# నగరనిజం

# జిల్లా అనుబంధం

## జర్నలిస్టు బండి రాజుకు ఉత్తమ జర్నలిస్టు అవార్డు



మహబూబ్నగర్ జిల్లా: నగర నిజం ఏప్రిల్ 19 తెలంగాణ ముచ్చట్లు తెలుగు దినపత్రిక వార్షికోత్సవ కార్యక్రమం ఆదివారం హన్మకొండ లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా యాజమాన్యం రిపోర్టర్ బండి రాజుకు "ఉత్తమ జర్నలిస్టు అవార్డు" ను ప్రదానం చేసి ఘనంగా సన్మానించి,సత్కరించింది.అవార్డు స్వీకరించిన అనంతరం బండి రాజు మాట్లాడుతూ..తనకు ఈ గౌరవం లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.జర్నలిజం రంగంలో మరింత నిబద్ధతతో పనిచేయడానికి ఈ అవార్డు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.తనను ప్రోత్సహించిన తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా ప్రజలకు నిష్పక్షపాతమైన, ఉపయోగకరమైన వార్తలను అందించేందుకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పత్రిక యాజమాన్యం, సిబ్బంది, పలువురు ప్రముఖులు మరియు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పలుస శంకర్ గౌడ్‌కు దక్షిణ భారతదేశ స్ఫూర్తి అవార్డు



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 19 శారద ఎడ్యుకేషనల్ సొసైటీ. హైదరాబాద్ వారు వనపర్తి చెందిన పదవీ విరమణ పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సాహిత్య కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్‌గౌడ్‌కు దక్షిణ భారతదేశ స్ఫూర్తి అవార్డు తో బిర్లా ప్లానెటోరియం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో అందించారు.శంకర్ గౌడ్ 36ఏళ్లలో ఎక్కడ పనిచేసిన పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగింది. అక్షర దీక్ష ,నైతిక విలువలు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, పుస్తక ప్రచారం యాత్ర,సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం అనేక కార్యక్రమాల ద్వారా విద్యా అభివృద్ధి కోసం కృషి చెసారు. సాహిత్య కళా వేదిక ద్వార సాహిత్య కార్యక్రమాలు, యువ రచయితలకు,కళాకారులకు ప్రోత్సాహం అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు,ఎటికాల పురుషోత్తం వైస్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య , సినీ కళాకారులు,పృథివ్ రాజ్, శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పట్నం కమల మనోహర్, పదవీ విరమణ పొందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిప్రసాద్ గౌడ్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





కల్వకుర్తి : నగర నిజం ఏప్రిల్ 19 కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు టి. రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్రలో పాఠ్యపుస్తకాల్లో పెట్టి భవిష్యత్ తరాలకు వివరించాలని చెప్పారు మరియు గౌడ సంఘం భవన నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తానని చెప్పారు పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్,మాజీ ఎంపీపీ లక్ష్మిదేవి రఘు రాములు,మరియు ఆమంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సి వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ .అంజయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసమూర్తి, ఎం అంబాజీ, మాజీ సర్పంచులు వి జైపాల్ రెడ్డి,పి. రమేష్ యాదవ్, టి సత్యనారాయణ గౌడ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టి.కృష్ణయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ నాయకులు పి అశోక్ బాబు ఏ వెంకటరెడ్డి, ఎండి యూసుఫ్, వి రాజు, పులిజాల విష్ణు, లింగం యాదవ్, ఏ సాయి కుమార్ గౌడ్, టి ప్రకాష్ గౌడ్,నరేందర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం




కోరుట్ల ఏప్రిల్ 19 (నగర నిజం) జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో సోమవారం రోజున శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ మహోత్సవము జరగనుంది. ఈ మహోత్సవానికి పైడిమడుగు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు హాజరుకావాలని 8వ వార్డ్ మెంబర్ ఆకువత్తిని నిరంజన్ గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్ పిలుపునిచ్చారు.

# ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

## అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి




నగర నిజం ఏప్రిల్ 19 సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ నిరుపేదల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని లాలాబాయి కాలనీ శ్రీ శ్రీ శ్రీ ముద్గల ఈశ్వరాలయం ఆలయంలో శ్రీ ఆనంద చైల్డ్ అండ్ న్యూరో హాస్పిటల్ డాక్టర్ ఆనంద్ కరణం మరియు డాక్టర్ సుష్మ.బి, సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, లాలాబాయి కాలనీ ప్రెసిడెంట్ అనిల్ అగర్వాల్, హాస్పిటల్ సిబ్బంది,ట్రస్ట్ ప్రతినిధులు,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి ఆలయానికి స్టీల్ సామాగ్రి విరాళం



రాయికల్, ఏప్రిల్19(నగర నిజం) జగిత్యాల జిల్లారాయికల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి ఇటిక్యాల గ్రామానికి చెందిన కీర్తిశేషులు చౌడారపు భూమయ్య--కిష్టాబాయి జ్ఞాపకార్థం వారి మనుమలు స్టీల్ సామగ్రిని విరాళంగా అందజేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా దేవాలయంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే ఉద్దేశంతో 100 స్టీల్ ప్లేట్లు, 50 స్టీల్ గ్లాసులు, 3 స్టీల్ టేబుళ్లు, ఒక బీరువాను సమర్పించారు.ఈ సందర్భంగా చౌడారపు రాజు–గంగాభవాని, చౌడారపు శ్రీధర్--అపర్ణ, చౌడారపు చంద్రశేఖర్--శ్వేత, చౌడారపు కిరణ్--పావని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, సమాజ సేవతో పాటు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు.
దేవాలయ కమిటీ సభ్యులు దాతలను అభినందిస్తూ, వారి సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

# చైతన్యపురిలో హిందూ సమ్మేళనం

## బీఆర్ఎస్ యువ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి




ఎల్బీనగర్ ఏప్రిల్ 19 (నగర నిజం):చైతన్యపురి డివిజన్‌లోని శివాజీ విగ్రహం సమీపంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీవాసులతో పాటు స్థానిక యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సోదరుడు ఆదిత్య పిలుపు మేరకు బీఆర్ఎస్ యువ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యత, సంస్కృతి పరిరక్షణపై చర్చలు జరిగాయి. కార్యక్రమంలో చింటు, జలంధర్, నరేష్, శ్రీధర్, గణేష్, నాగరాజు, మహేష్, సాయి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో ధోనీ సందడి

**హైదరాబాద్ నుండి ముంబాయి బయలుదేరిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు**
**ధోనీని చూసేందుకు ఎగబడ్డ అభిమానులు**
**గాయం కారణంగా ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ కు దూరంగా ఉన్న ధోనీ**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 19(నగరనిజం ప్రతినిధి):భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఎం.ఎస్ ధోనీ ఆదివారం నాడు శంషాబాద్ విమానాశ్రయంలో సందడి చేశారు. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్ లో పాల్గొనడానికి హైదరాబాద్ వచ్చిన ధోనీ.... కాలికి గాయం కారణంగా మ్యాచ్ కు దూరంగా ఉన్నాడు. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు విజయం సాధించింది. హైదరాబాద్ లో మ్యాచ్ ముగిసిన నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు హైదరాబాద్ పర్యటన ముగించుకొని ఆదివారం నాడు ముంబాయి కి బయలుదేరింది. ఈ నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో ఎం.ఎస్ ధోనీ సందడి చేశారు. హైదరాబాద్ పర్యటన ముగించుకొని వెళ్తున్న ధోనీని చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. దీంతో పోలీసులు గట్టి భద్రత మధ్యన ధోనిని తరలించాల్సి వచ్చింది.

# ప్రపంచమేధావి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి ఆహ్వానం




కల్వకుర్తి ఏప్రిల్ 19 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)భారతరత్న, ప్రపంచ మేధావి డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగని మర్యాదపూర్వకంగా కలిసి1 ఆహ్వానించడం జరిగింది.ఆదివారం మధ్యాహ్నం కల్వకుర్తిలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగని కలిసి, పాన్ గల్ మండలం జమ్మాపూర్ గ్రామంలో నిర్వహించనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరవేయడం, సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ఆయన బాటలో ముందుకు సాగాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ పాన్‌గల్ మండల అధ్యక్షులు పెరుమళ్ళ రామకృష్ణ, జమ్మాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం ఈ రాములు, ఎర్రం కురుమెంధర్, మహేష్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. ఎర్రం నాగేంద్రం, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్లశివ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు గంధం లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద నరసింహ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తిక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు టైగర్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు. జమ్మాపూర్ గ్రామంలో నిర్వహించనున్న ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు, యువత, బీసీలు, ఎస్ సి లు, సంబండ వర్గాలు , బలహీన వర్గాలు, వికలాంగులు, వృద్దులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# నేటి నుండి ఓపెన్ స్కూల్ పది ఇంటర్ పరీక్షలు

## పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: డిఇఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా ఏప్రిల్ 19 నగరనిజం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టి ఓ ఎస్ ఎస్ ) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు నాగర్ కర్నూల్ జిల్లాలో ఏప్రిల్ 20వ తేదీ (సోమవారం) నుంచి ప్రారంభంకానున్నాయి.ఈ పరీక్షలు ఏప్రిల్ 27వ తేదీ వరకు కొనసాగనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్‌తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.ఆదివారం డిఈఓ రమేష్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా పరీక్షల వివరాలను వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా మండలం విద్యాధికారులు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా ఏర్పాటు చేసినట్లు వివరించారు.పరీక్షల సమయాల విషయానికి వస్తే, ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించబడతాయి. ఇంటర్మీడియట్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు కొనసాగుతాయి. విద్యార్థులు కనీసం పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చే వారికి ప్రవేశం ఉండదని డిఇఓ స్పష్టం చేశారు. జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట పట్టణ కేంద్రాల్లో మొత్తం 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతికేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించి పర్యవేక్షణను కట్టుదిట్టం చేశామని, పరీక్షలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ప్రత్యేక స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా ఓపెన్ స్కూల్ పదవ తరగతి పరీక్షలకు మొత్తం 492 మంది విద్యార్థులు హాజరుకానుండగా, ఇంటర్మీడియట్ పరీక్షలకు 1097 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరందరికీ హాల్ టికెట్లు ఇప్పటికే జారీ చేయబడినట్లు, విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు గుర్తింపు కార్డును తీసుకురావాలని డిఇఓ సూచించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్లకు అనుమతి లేదని, ఆయన స్పష్టం చేశారు.అలాగే కాపీ కేసులను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సౌకర్యాలను ప్రతి కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యాలను సమృద్ధిగా కల్పించామని, అవసరమైతే వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డి ఈ ఓ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, సమయపాలన పాటించాలని, ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని హెచ్చరించారు. మొత్తానికి, నాగర్ కర్నూల్ జిల్లాలో టి ఓ ఎస్ ఎస్ పరీక్షలు సజావుగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అన్ని విధాలుగా సిద్ధమైందని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని డిఇఓ రమేష్ కుమార్ ఆకాంక్షించారు.

నగరనిజం


19 ఆదివారం,ఏప్రిల్,2026

# మహిళా బిల్లు, డిలిమిటేషన్‌పై విమర్శలు ప్రభుత్వ వైఖరిపై తీవ్ర వ్యతిరేకత



ఎల్బీనగర్, ఏప్రిల్ 19 (నగర నిజం) మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అంటూ కేంద్రం తీసుకొస్తున్న బిల్లుల నేపథ్యంలో, ఓబీసీలకు రావాల్సిన హక్కులు కోల్పోయే పరిస్థితి నెలకొంటోందని పలువురు నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిల్లుల రూపకల్పనలో పారదర్శకత లేకుండా, రాత్రికి రాత్రే నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ, మహిళా రిజర్వేషన్ అవసరాన్ని ఎత్తిచూపినప్పటికీ, సామాజిక న్యాయం దృష్ట్యా అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఓబీసీలకు ప్రత్యేకంగా సబ్‌కోటా లేకపోతే, వారి హక్కులు దెబ్బతింటాయని పేర్కొన్నారు. ఇక డిలిమిటేషన్ బిల్లు విషయంలో కూడా ఆయన సందేహాలు వ్యక్తం చేస్తూ, జనాభా ఆధారంగా సీట్ల పునర్విభజన జరిగితే కొన్ని రాష్ట్రాలు నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా సమాన అభివృద్ధి, సమాన ప్రాతినిధ్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రేవతి గౌడ్ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ పేరుతో ఓబీసీ మహిళలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. 33 శాతం రిజర్వేషన్‌లో ఓబీసీలకు సరైన వాటా కేటాయించకుండా బిల్లును తీసుకురావడం అసమానతలకు దారితీస్తుందని పేర్కొన్నారు. “ఒకవైపు మహిళలకు న్యాయం చేస్తున్నట్టు చెబుతూనే, మరోవైపు ఓబీసీల హక్కులను కుదించే ప్రయత్నం జరుగుతోంది. బిల్లులు రాత్రికి రాత్రే తయారు చేసి, ఆమోదం పొందకపోతే ప్రతిపక్షాలపై నెట్టే రాజకీయ ధోరణి ప్రజలకు అర్థమవుతోంది. ఈ విధానం చూస్తే చాణక్యుడే ఆశ్చర్యపోయే పరిస్థితి,” అని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో మహిళా బిల్లు, డిలిమిటేషన్ బిల్లులపై పునర్విమర్శ జరపాలని, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత, సమానత్వం అత్యవసరమని పేర్కొంటూ ప్రభుత్వ వైఖరిపై వ్యతిరేకత వ్యక్తం చేశారు.

# శ్రీ సాయిరాం కాలనీలో ఘనంగా చర్చ్ 45వ వార్షికోత్సవం



ఎల్బీనగర్, ఏప్రిల్ 19 (నగర నిజం) బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయిరాం కాలనీలో మహనైమ్ ఫుల్ గాస్పెల్ చర్చ్ ఆఫ్ గాడ్ 45వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి చర్చ్ పాస్టర్ జాన్ బాబు, జాన్ బోయాని ఆహ్వానం మేరకు మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చర్చ్ సభ్యులందరికీ 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సేవాభావం పెంపొందించడంలో ఇలాంటి ఆధ్యాత్మిక సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవరెడ్డి, ట్రెజరర్ కోటేశ్వరరావు, కన్వీనర్ హరికృష్ణతో పాటు వనస్థలిపురం డివిజన్ మాజీ అధ్యక్షుడు నూతి శ్రీనివాస్, సీదార్ల జాన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సుధీర్, చిన్న యాదవ్, కౌశిక్, శబరినాథ్, దిలీప్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షుడు సురేష్ కుమార్, మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన సుధీర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి





ఎల్బీనగర్, ఏప్రిల్ 19 (నగర నిజం) ఎల్‌బి నగర్ పరిధిలోని గడ్డి అన్నారం డివిజన్‌లో పెరిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావును స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి కలిసి హరీష్ రావును కలుసుకుని అభివాదం తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పరస్పరం మాట్లాడుకుని స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశం సౌహార్ద వాతావరణంలో కొనసాగింది.

# కర్మన్ఘాట్‌లో కరాటే బెల్ట్ పోటీలు విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

### మాధవ నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్




ఎల్బీనగర్, ఏప్రిల్ 19 (నగర నిజం) ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ఘాట్ డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కమ్యూనిటీ హాల్‌లో యోధ గుర్జా రియో కరాటే డో ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు కరాటే బెల్ట్ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కరాటే మాస్టర్ డి. కిరణ్ కుమార్ పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవ నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ హాజరై, విజేతలకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా ఈ కరాటే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. బెల్ట్ సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆత్మరక్షణ నైపుణ్యాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కరాటే ద్వారా క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి క్రీడల్లోనూ ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యోధ గుర్జా రియో గ్రాండ్ మాస్టర్ జి. విట్టల్, స్టేట్ ప్రెసిడెంట్ రాధా శ్యాంత్రి, ప్రధాన కార్యదర్శి ఎం. రఘు కుమార్, సీనియర్ కరాటే మాస్టర్లు ప్రవీణ్, శ్రీకాంత్, విజయ్, విజయ్ సేనారెడ్డి, పల్లెల నరసింహారెడ్డి, రాజేష్ యాదవ్, విక్రమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెరిక బాలికల వసతి గృహం శంకుస్థాపన మాజీ మంత్రి హరీష్ రావు హాజరు



ఎల్బీనగర్ ఏప్రిల్ 19 (నగర నిజం) గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కమలనగర్ కాలనీ సాయి గార్డెన్స్‌లో నూతనంగా నిర్మించనున్న పెరిక బాలికల వసతి గృహానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. అలాగే మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాలికల విద్యాభివృద్ధికి వసతి గృహాలు ఎంతో అవసరమని, ఈ వసతి గృహం ద్వారా పేద కుటుంబాలకు చెందిన బాలికలకు మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని తెలిపారు. సమాజ అభివృద్ధిలో విద్య కీలకమని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.




# మేఘా సమ్మర్ క్యాంప్ కరపత్రం ఆవిష్కరణ పిల్లల సమగ్రాభివృద్ధికి అవసరం: గోపాల్ ముదిరాజ్



ఎల్బీనగర్, ఏప్రిల్ 19(నగర నిజం) కర్మాన్ ఘాట్ డివిజన్ పరిధిలోని మాధవ నగర్‌లో మైండ్ 4 ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27 నుండి మే 2 వరకు నిర్వహించనున్న “మేఘా సమ్మర్ క్యాంప్” కరపత్రాలను మాధవ నగర్ ప్రెసిడెంట్ గోపాల్ ముదిరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో పిల్లలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడులు, చదువు సంబంధిత సమస్యలు, సమాజంలో వస్తున్న మార్పులను ఎదుర్కొనే విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రుల విలువలు, జీవన నైపుణ్యాలు పిల్లలకు తెలియజేయడంలో ఇలాంటి సమ్మర్ క్యాంప్స్ కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఉన్నత విద్యలు చదివినప్పటికీ సరైన దారిలో మార్గనిర్దేశం లేక చాలామంది యువత నిరుద్యోగం, చెడు అలవాట్లకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పిల్లల మానసిక, శారీరక వికాసానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో సైకాలజిస్టులు, బిజినెస్ ట్రైనింగ్ నిపుణులు, వేదిక్ మ్యాథ్స్ ఎక్స్‌పర్ట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు, కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్లు పాల్గొని విద్యార్థులకు శిక్షణ అందించనున్నారు. మాధవ నగర్ మరియు పరిసర ప్రాంతాల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ మేఘా సమ్మర్ క్యాంప్‌లో చేర్పించి వారి అభివృద్ధిని చూడాలని గోపాల్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పన్నాల మురళీధర్, డాక్టర్ కొండల పులి, మల్లయ్య, చక్రిధర్, శంకరాచారి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కే రవీందర్ కుమార్‌కు దళిత రత్న అవార్డు



హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని బొరబండ డివిజన్ వినాయక రావు నగర్ ప్రాంతానికి చెందిన కే రవీందర్ కుమార్ గారు హైదరాబాద్ జిల్లా స్థాయి దళిత రత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వినాయక రావు నగర్ బస్ స్టాప్ సమీపంలోని పోచమ్మ గుడి అధ్యక్షుడిగా సేవలందిస్తున్న కే రవీందర్ కుమార్ గారు సామాజిక సేవలో చేసిన కృషికి ఈ అవార్డు లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కే పెద్ద లక్ష్మణ్ గారు తమ కుమారుడు కే రవీందర్ కుమార్ గారిని అభినందించారు. అలాగే కుటుంబ సభ్యులు మరియు అనుచరులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలయ్య రాష్ట్ర కార్యదర్శులు, హనుమంతు డు హైదరాబాద్ జిల్లా యూత్ అధ్యక్షుడు గంట శీను, దళిత నాయకులు కే సురేందర్ దయానంద్, కే సతీష్ కుమార్ జూతదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రాజు జాతీయ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మల్లేష్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు దళిత నాయకులు, కార్యకర్తలు హాజరై రవీందర్ కుమార్ అభినందించారు.

# దుర్గాదేవిని దర్శించుకున్న గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



గజ్వేల్ మండలం, ఏప్రిల్ ,19,(నగర నిజం): గజ్వేల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు మెదక్ జిల్లా వన దుర్గాదేవి అమ్మవారి దర్శించుకున్నారు.రేపు కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న చలో జగిత్యాల బహిరంగంగా సభ విజయవంతం కావని కోరుతున్నారు. 30 నేలల కాలం లో కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ లు 420 హామీలు అమలు చేయడంలో విఫలం కావడంతో ప్రజలలో నైతికతను కోల్పోవడం తో డివాట్స పాలిటిక్స్ పలుపడుతున్నాడు రేవంత్ రెడ్డి , జగిత్యాల సభ కానీ విని ఎరుగని వినూత్న రీతిలో జరుగుతున్న సందర్భంగా 60 సరులు పైగా గా డిల్లీ ప్రయాణం తప్పు సాదించింది ఏమీలేదు ,కాళేశ్వరం ఒక్క అద్భుతమైన కట్టడం 30 నెలలుగా కాలేశ్వరం కోలిందని చెప్తున్నా ఈ రేవంత్ రెడ్డి రేపు కాలు వేశారు కాలేశ్వర సందర్శకులు నీ మరణం ఏంటి ప్రశ్నిస్తున్న ప్రజలు సారే కావాలంటున్నారు. ప్రజలు జై తెలంగాణ జై కేసీఆర్ ఈ కార్యక్రమంలో గజ్వేల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల రమేష్ గౌడ్, బైరం శివకుమార్, భీమప్ప, మధుసూదన్, కొమురయ్య, యాదవ్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, పాండు, పంగ మోహన్ బాబు,పంజా రాజమల్లు , రామస్వామి,దశరథ,వెంకటేశం,యాదగిరి, హైమద్,మహిపాల్, తదితరులు పాల్గొన్నారు

# నాగోల్‌లో సనాతన ధర్మ ప్రచారంతో ఘనంగా హిందూ సమ్మేళనం

## బీజేపీ సీనియర్ నాయకురాలు లయ కాలంశెట్టి





ఎల్బీనగర్, ఏప్రిల్ 19 (నగర నిజం): సనాతన ధర్మ ప్రచారం, భారతీయ సంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నాగోల్ పరిధిలోని మత్తుగూడ బస్తీలో ఆదివారం ధార్మిక కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగింపు వరకు భక్తి వాతావరణం నెలకొని, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన "బీజేపీ సీనియర్ నాయకురాలు లయ కాలంశెట్టి" మాట్లాడుతూ, సనాతన ధర్మం ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వం, సత్సంకల్పాల మార్గాన్ని చూపుతుందని పేర్కొన్నారు. సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్, అమోఘ దేశపతి, ముఖ్య వక్తగా కరుణ సాగర్ కాశీంశెట్టి, ప్రత్యేక వక్తలుగా చీకొంటి, రమ్యకృష్ణ (రచ్చ రాములమ్మ) పాల్గొని సనాతన ధర్మ గొప్పతనం, ఆచార సంప్రదాయాల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ధర్మాచరణ ద్వారా వ్యక్తిగత శాంతి, సామాజిక ఐక్యత సాధ్యమవుతుందని వారు వివరించారు. ఇతర ఆధ్యాత్మిక నాయకులు, సేవా సంస్థల ప్రతినిధులు కూడా హాజరై భక్తులకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమం సందర్భంగా భక్తులకు ధార్మిక సందేశాలు, సాంస్కృతిక విలువలపై అవగాహన కల్పించారు. ఈ ధార్మిక సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE